# రైలుగ్రహణం

వాకాటి పాండురంగారావు

సుందరరావుకు బలే ఉషారుగా వుంది.

అసలు అంతకుముందు రాత్రి నిద్ర పడితేనా? గంటకోసారి లేచి కూచుని రైలు గోపాల్ స్టేషన్‌కు వచ్చివుంటుంది... గ్వాలియర్ దాటివుంటుంది ...బోనా దగ్గరికి వస్తుంటుంవి ...అంటూ అంచనాలు వేస్తూ పడుకున్నాడు.

ఎలాగయితే నేమి, తెల్లవారింది.

అయిదింటికే లేచి కాలకృత్యాలు తీర్చుకున్నాడు సుందరరావు. ఎన్నడూ అంత తెల్లవారుజామున లేచినవాడు కానందువలన కొంత, ఆపూట పీరద వస్తున్నందువలన మరింత, ఆతగాడికి యావత్ చరాచర ప్రపంచమూ వినూత్నంగా, శోభాయమానంగా కనిపిస్తూంది.

పనిమనిషి ఆరింటికి వచ్చింది. ఆ వున్న నాలుగ్గిన్నెలూ తోమిపెట్టింది. వెళ్తూ వెళ్తూ అడిగింది: "అమ్మగారు ఇవాళొస్తారు కదండీ—"

"అవునవును....ఇవాళ పదింటికి రావాలి....ఆ వెధవ బండి సరిగా వచ్చిపడితేను....చూచావు మంగమ్మా! మన దేశంలో రైలుబళ్ళున్నాయే, అవి జపానులో ఎద్దుబండ్లకన్న స్లో అన్నమాట... ఒక్కోసారి ఇవాళ రావాల్సిన రైలుబళ్ళు రేపుకూడ వస్తుంటాయి....ఇవి అసలు రైలుబళ్ళు కావు. శాపగ్రస్తాలయిన వత్తుగుల్లలన్నమాట—" అంటూ గడగడ ఆవేశంతో మాట్లాడేస్తున్నాడు. ముక్తసరిగా ఏదో ఒకమాట తప్పిస్తే ఎక్కువగా మాట్లాడని బాబుగారిట్లా ఏముషా తరబడి మాట్లాడడం — మంగమ్మకు వింతగా వుంది.

రైలుబళ్ళు, రైట్ సోదరులు, జంబో జెట్లు, వ్యోమనౌకలు ఇత్యాది విషయాల మీద అనర్గళంగా మరో నాలుగు నిమిషాలపాటు మాట్లాడిన తర్వాత తన ఎదుట నిల్చుని వింటున్నది—అక్షరం ముక్కరాని అంట్లుతోమే మనిషి అని తెలుసుకుని అవుటర్ సిగ్నల్ దగ్గర ఎర్ర దీపం చూచిన రైలుబండిలా ఠక్కున ఆగిపోయాడు సుందరరావు.

"అయితే, నేను మధ్యాహ్నం వస్తానులెండి—" అంది మంగమ్మ.

"మరే, రా" అన్నాడు సుందరరావు.

ఆవేళ సోమవారం. మామూలు

నయితే. వీరద పుట్టింటికి వెళ్లిన ఈ రెండు నెలలపాటు, మంగమ్మ, ఒక్క-ఆదివారం మినహాయిస్తే పొద్దున పూట మాత్రమే వచ్చి వెళ్తుండేది. ఇవాళ ఇంటి ఇల్లాలు వస్తూంది గనుక మంగమ్మ షిఫ్ట్ మారుతుందన్నమాట.

మంగమ్మ అలా వెళ్ళగానే కాఫీ తయారు చేశాడు. సదరు దివ్య పానీయాన్ని సేవిస్తుండగా పేపరు కుర్రవాడు "డెయిలీ టైమ్స్" పడేసి వెళ్ళాడు.

యథాలాపంగా ఎడంచేత్తో దాన్నితీసి- "79 మంది మరణం-" అన్న శీర్షిక చూచిన సుందరరావు తన కుడిచేతిలోని వేడి వేడి కాఫీని నోట్లో పోసుకుని తెనాలి రామలింగడి పిల్లిలా కుయ్యోమన్నాడు. అంటూనే దృష్టిని మరల్చకుండా దిన పత్రిక నవలోకించాడు. "పశ్చిమ జర్మనీలో గెట్స్‌విల్ విమానాశ్రయం వద్ద బోస్టన్ విమాన పతనం" అన్న ఉపశీర్షిక చూచి సుందరరావు మనసు కుదుటపడింది; ఆ వెను వెంటనే అతడికి ఆ దిన పత్రికమీద కోపం వచ్చింది.

వెధవన్నర వెధవ శీర్షికా. వీడూను-వడీ సబ్బెడిటరు! ఇట్లా గుండె లవిసిపోయేలా "79 మంది మరణం" అన్న దానిని పై పంక్తిలో పీడి బుర్ర కాయిలంత అక్షరాలలో వేసి. అసలు వివరాలను క్రింద పంక్తిలో వీడి బుర్రలోని సరుకంత చిన్నక్షరాలలో వేస్తాడేమి? పీడేటి జర్నలిస్టండీ—హా! భరతదేశమా! ఆఖరికి పత్రికలు కూడా అసమర్థుల చేతిలోకి వచ్చివేశాయి కదా—అనిమొదట కోపించి తదుపరి శాంతించినవాడై ఆ పత్రికా రాజంపు మొదటి పుటలోని ఇతర శీర్షికలను పరికించాడు.

"దొమ్మగూడెంలో నక్సలైట్ల సంఘర్షణ—నలుగురి మరణం"

"కాశీ విశ్వవిద్యాలయంలో లెక్చరర్‌కు కత్తిపోటు"

"భోపాల్‌దగ్గర పెళ్లి బృందం దోపిడి"

"ఢాకాలో తుపాకులకు ఎనిమిదిమంది ఎర"

"ఆగ్రాలో మహిళా అడ్వకేటు మానభంగం"

"వియత్నాంలో 256 అమెరికన్ల బలి"

—అబ్బబ్బా!

హాయిగా తెల్లవారింది. ఆకాశం నిర్మలంగా నీలంగా వుంది సూర్యుడి. లేలేత కిరణాలు అందంగా వెలుగుతున్నాయి. పక్షులు కలకల మంటున్నాయి. వీథిలో పిల్లలు కేరింతలు కొడుతూ ఆడుకుంటున్నారు. పక్కింటావిడతో ఆమె మొగుడు సరసాలాడుతున్నాడు. "కనుల విందుగ నేడు—" అని కమ్మగా పాడుతూంది రేడియో.

ఇంత హాయిని. ఇంత సుఖాన్ని. ఇంత ఆనందాన్ని మంటగలిపి నాశనం చేసి పాలసముద్రంవంటి మనసును విప్పుం

వాన కురిపించడానికి తయారవుతూంది దినపత్రిక—అని విసుక్కున్నాడు సుందరరావు.

అసలు కొన్నాళ్ళు దినపత్రికలను ఆపి వేస్తే ఈ యుద్ధాలు అవీ ఆగిపోయి, ఈ భూమిమీద శాంతి నెలకొంటుందేమో.... ఎవరన్నా ఉ థాంట్ కీ మాట చెబితే బాగుండును....లేకపోతే కనీసం దిన పత్రిక లేవీ పొద్దుటిపూట అచ్చయి బజారు లోకి రాకూడదనీ, ఏ మధ్యాహ్నమో, సాయంకాలమో మాత్రమే రావాలనీ శాసనం చేయించాలి — అదీ వీలుకాక పోతే ఈ హత్యలు, శవాలు, మంటలు, మానభంగాలు వీటన్నిటిని ఏమధ్య పేజీ లోనో అచ్చొరిస్తే బాగుండును—అని దినపత్రికలను గురించి కాస్త సవివరం గానే అనుకున్నాడు సుందరరావు.

ప్రక్కింటి వాళ్ళమ్మాయి బడి బస్సు హారన్ మోగింది వీధిలో. ఎనిమిది అవ వస్తూందని ఉలిక్కిపడ్డాడు సుందర రావు.

ఇక వెధవ పత్రిక చదివి ఉల్లమూ, ఉల్లాసమూ పాడు చేసుకోదలచుకో లేదు. ఆ పత్రిక నలా విసరివేశాడు. ఈల వేసు కుంటూ, మధ్య మధ్య ఆపుతూ షేవింగ్ చేసుకున్నాడు. వేన్నీళ్ళతో స్నానం చేశాడు. వళ్ళు ఓమారు ఎక్కువగానే రుద్దుకున్నాడు. తీరా స్నానం అయ్యాక చూస్తే ముందుగానే తువ్వాలు తెచ్చిపెట్టు కోలేదని తెలిసింది. ఇప్పి వంచెతో ఒళ్ళు తుడుచుకున్నాడు. రేపటినుండి నీరజ అన్నీ జాగ్రత్తగానే ముందరే అమర్చు తుంది. ఇట్లాంటి మతిమరపు పనులేమీ చేయకుండా వెయ్యికళ్ళతో, చిరునవ్వుల జల్లులతో తన్ను చూచుకుంటుంది - అను కున్న సుందరరావు గుండెలో వెన్నెల వెలిగింది.

స్నానం అయ్యాక బట్టల అధ్యాయం దగ్గర మళ్ళీ నీరదే తయారయింది ఆమె కిష్టమయిన చాకలేటు రంగు టెర్లిన్ ప్యాంటూ, ఆకాశనీలపు రంగు స్లాక్ తొడుక్కున్నాడు.

ఫ్లాస్కులోకి కాఫీపోశాడు. మరి అలిసి పోయిన నీరద టాక్సీ దిగగానే - ఇవ్వాలి కదా....హోటల్ వాడితో ''కేరియర్'' పంపించమని చెప్పాడు. ఆ కేరియర్ని ప్రక్కింటావిడ తీసి వుంచుతానంది. పెరుగు సరే, రాత్రే తోడుపెట్టాడు. ఇల్లూ, ఉల్లమూ నీరదకు స్వాగతం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాయి.

ఎనిమిదిన్నరయింది. వెళ్ళి బస్ స్టాండ్లో నిల్చున్నాడు. అట్లా వెళ్ళి నిల్చున్న ఇరవైతొమ్మిది నిముషాలకు గాని బస్సురాలేదు. ఆ ఇరవై తొమ్మిది నిముషాలలో సుందరరావు మౌనంగా చేసిన విమర్శలను వినివుంటే ఆ బస్సు రవాణా సంస్థ వారందరూ మూకుమ్మ డిగా ఆత్మహత్య చేసుకుని వుండేవారు. సరిగా ఆ ఇరవైతొమ్మిది నిముషాలతో ఆ పట్నపు పెద్ద రోడ్డుమీద ఒక్క టాక్సీ

గాపీ, ఆటో రిక్షాగాని రాకపోవడం చూచిన సుందరరావు మనసున ఒక్క క్షణం— "చూచావా, మానవ సంకల్పం ఎంత బలహీనమైనదో!" అన్న వేదాంతభావం మొలకెత్తింది. ఆ మొలక మారాకు తొడక్కముందే పదహారో నెంబరు బస్సు వచ్చి ఆగింది.

బస్సెక్కి నిలబడిన సుందరరావు వాచీ చూచుకున్నాడు. తొమ్మిది ఇరవై అయింది. ఇంకొక పావుగంటలో తాను స్టేషను చేరుతాడు. అప్పటి కికరైలు బండి రావడానికి ఇరవై నిముషా లుంటాయి.

బస్సు దిగాడు. స్టేషనులోకి అడుగు పెట్టి ప్లాట్‌ఫారం టిక్కెటు కొనుక్కున్నాడు. స్టేషన్ హాలులోని గడియారం తొమ్మిది నలభై రెండు చూపిస్తూంది. పరుగెత్తి వెళ్ళాడు.

"ఎంక్వైరీ" కిటికీ దగ్గర జనం విపరీతంగా గుమిగూడి వున్నారు. కేకలూ పెడబొబ్బలూ, ఆశ్చర్యార్థకాలూ—గందర గోళంగా వుంది పరిస్థితి. గుంపులోకి దూరబడి కంచువంటి కంఠంతో అడి గాడు నీరదాపతి—"19 డవున్ ఎప్పుడు వస్తూంది, ఏ ప్లాట్ ఫారం మీద వస్తూంది?"

గుమాస్తా చెప్పాడు—"19 డవున్ ఎప్పుడొస్తుందీ తెలియదు. అసలు ప్రాగ్రా స్టేషను వరకూ ఆ బండియొక్క జాడకూడా ఏమీ తెలియలేదు—"

సుందరరావు చెవులు నమ్మమన్నాయి నమ్మము — అని నమ్మె చేశాయి— జెకోస్లోవాక్ పౌరులవలె.... "నిజంగా.... నిజంగా నే?"

"ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురి అయి నక్షేమ వార్తలు లేవు....గనుక ఏమి జరిగిందీ కనుక్కోవడానికి ఇటునుంచీ ఆటునుంచీ కూడా ప్రత్యేకపు అన్వేషణ బృందాలు బయలుదేరి వెళ్ళాయి. వారి నుండి ఇంకా ఏ సమాచారమూ రాలేదు.

"ఇంతకీ ఏమయ్యుంటుందంటారు?" అంత కలకలంలోను ఒక భారత పౌరుడి కంఠం వినిపించింది.

"బండి మోగ్రాను విడిచింది. కాని ఇక్కడికి రాలేదు. దారి మధ్యలో తంతి సౌకర్యాలు విచ్ఛిన్నమయి ఉన్నాయి" అన్నాడు గుమాస్తా—

"అక్కడ బయలుదేరి ఇక్కడకు రాలేదు. కాని ప్రమాదానికి గురికాలేదు. అంతే—"


"రైలు కనబడకుండా పోయిందన్న మాట!"

"ఏ–మి–టీ రై—లు—బం—డి క–న–ప–డ–లే–దా–" ఒక్కొక్క అక్షరమూ ప్రాగ్‌లో రష్యన్ టాంకుల్లా దొర్లి వచ్చింది.

సుందరరావు మూర్ఛపోయాడు.

* *

"డెయిలీ టైమ్" విలేకరి గుర్నామ్ సింగ్ స్టేషన్‌నుండి హడావిడిగా ఫోన్




చేశాడు సంపాదకుడు వ్యాసమూర్తికి.

వ్యాసమూర్తికి గుర్నామ్‌పింగ్ అంటేనే మంట. అంతకుముందు సర్దార్జీల గురించి ఎన్నో జోకులు విన్నాడు కాని వ్యాసమూర్తి—అట్లాంటి జోకు ఒకటి ఆరడుగుల ఎత్తుంది, గుబురైన గడ్డంకలది. రెండు కాళ్ళతో ఎం.పి. సిఫార్సుతో నడిచివచ్చి తన పత్రికలో తన అభీష్టానికి వ్యతిరేకంగా ఉద్యోగంలో చేరుతుందని అనుకోలేదు. పోతే ఆ గుర్నాముపింగ్‌తో పత్రికా రచయిత లక్షణాలు ఒకటికాదుగద దానిలో నూరవ వంతయినా లేదు. వెళ్ళి ఒకరిని ఇంటర్వ్యూ చేసి రావయ్యా అంటే అడగరాని ప్రశ్న లడిగి చివాట్లు తిని వచ్చాడు. ఇక "సబ్బింగ్" సరే బొత్తిగా తెలియక

పోయె. ఏ మూడు రోజులనాటి పు
పోయిన వార్తనో చచ్చు హెడ్డింగ్
మొదటి పేజీమీద వెలిగిస్తాడు. లే
ఏదయినా మంచివార్త ఇస్తూ, దాని
ఆయుష్షపట్టువంటిదానిని నిర్దాక్షిణ్యం
"ఎడిట్" చేసి అవతల పారవేస్తాడు.

నిన్ననగా నిన్న రోజురోజంతా ఊ
ఊరంతా తిరిగి ఒక్క సెంటిమీ
వార్త కూడా సేకరించలేక పోయా
పై పెచ్చు సరిగ్గా బల్ల దగ్గర కూర్చు
"నగరంలో ట్రాములైన్ల పొడ
అంటూ రెండు కాలమ్స్ మేటర్ పి
చేశాడు బృహస్పతి. ఇట్లాంటివాడి
దినపత్రిక నడపడం కన్న అది
జీతంబియ్యాని మిడిమేలపు దొ
గొల్చుట ఎంతో మేలు—నా బ్లడ్‌ప్రె

పరి ఎక్కువగా అయిపోకముందే వీడు
న్ను విడిచిపోవాలి — లేదా నేను వీడిని
దిచిపోవాలి — అంతేకాని ఈ దిన
త్రిక — అనే ఒరలో ఈ కత్తి. మంగలి
త్తి ఇమడవు. ఇమడజాలవు. ఇమడ
వు — అన్న నిశ్చయానికి వచ్చి
న్నాడు దూర్వాసుడైన వ్యాసమూర్తి.

అట్లాంటి వాడిని, అందులోనూ ఆ
ల్లవారుజామున నాలుగుదాక ప్రెస్‌లో
ండి, సుప్రసిద్ధ నర్తకి మైనాదేవి
రించిన ఫీచర్‌తో నాగపూర్ మేయర్
తో అచ్చులోకి వెళ్ళదాన్ని. ఆఖరి
జావ చూచి, కట్టిన ప్రేమను విప్పించి
యర్ బ్లాక్‌స్థానే మైనాదేవి బ్లాక్‌ను
ప్పించి, అన్నీ ఒకసారి మళ్ళీ సరి
చి వచ్చి సున్నమై కొంపజేరి
ంచానికి అడ్డంగా పడి నిద్ర పోతున్న
డిని — తొమ్మిదిన్నర గంటలవేళ ఫోను
దలేపి కూచోబెట్టి — గుర్నామ్‌సింగ్
ప పత్రికా రచనా జీవితంలో కెల్లా
వ్వుదయిన స్కూప్ సంపాదించానన్న
యగర్వంతో.

"మేష్టారూ! బ్రహ్మాండమైన
ర్త — "బడ్డింగ్ జర్నలిస్టుల" పాలిటి
ప్రసాదంలాటి వార్త — మన 'మార్నింగ్
షన్'లోకి వెళ్ళవలసిన వార్త — పోతే
త్తైంది. దీనినీ రెండు ప్రకటనలనూ
పి ఓ సప్లిమెంటును వేయవచ్చునేమో
దండి —"

"ఏమిటయ్యా నీ వాగుడు — తెల్ల
గుట్టంమీద రిపోర్టింగ్‌కి వెళ్ళొద్దు మొర్రో
అంటే వినకూడదూ?" అని విసుక్కు
న్నాడు వ్యాసమూర్తి.

"కాదండీ స్వామీ! హాట్ — హాటర్ —
హాటెస్ట్ వార్త — మన 19 డవున్
ఎక్స్‌ప్రెస్ ఉంది చూశారూ — అది ఇవాళ
కనబడ లేదండీ బాబూ — ఏకంగా ఒక
రైలుబండి బండే కనబడుటలేదు.... ఇహ
చెప్పండి — మీ యాభై ఏళ్ళ పత్రికా
జీవితంలో ఇట్లాంటి వార్త నెప్పుడయినా
విన్నారా?"

"ఏమిటీ — రైలుబండి క — న — బ —
డ — లే — దా — ఇదిగో గుర్నామ్‌సింగూ
ది సీస్ ది లిమిట్.... ఇంక ఒక్క క్షణం
కూడా నే భరించలేను. ఆ తర్వాత నా
ఉద్యోగం పోతే పీడాపోయెగాని ఈ క్షణం
నుండి నువ్వు మాజీ విలేఖరివి.... తెలి
సిందా? యు ఆర్ డిస్‌మిస్‌డ్!" అని
ఫోన్ పెట్టేసి పడక మీదకు వాలి
పోయాడు వ్యాసమూర్తి.

* *

మైనాదేవి ఆ బండిలో రావాలి.

సాయంకాలం ఆమె నృత్య ప్రదర్శన
వుంది.

ఆ నృత్యప్రదర్శన నేర్పాటు చేసిన
'రసమంజరి'వారు ఆ ప్రదర్శనకు ఒక
నెలరోజులనుంచి మాంచి 'పబ్లిసిటీ'
ఇచ్చారు. అయిదారువేల రూపాయలదాక
వసూలయింది. నగరంలోని రసికలోక
మంతా ఆ కార్యక్రమంకోసం తహతహ
యు వ

లాడిపోతున్నారు. అవ్వాళ పొద్దున 'డెయిలీ టైమ్స్'లో మైనాదేవిమీద వ్యాసం చదివి, ఫోటో చూచి వారి తహతహ తహతహన్నర తహతహన్నరయింది.

కాని ఆమె రావలసిన రైలుబండి కన బడలేదుట! ఇదెక్కడి చోద్యం! రస మంజరి కార్యదర్శి మురళీధర్‌కు మతి పోయింది ఆ వార్త నతడు మొదట, మిగతా అందరు మామూలు మనుష్యుల్లాగే నమ్మలేదు. తీరా స్టేషన్‌కు వెళ్ళి అడిగితే అక్కడ స్వయంగా రైల్వే ఉద్యోగి—"అయ్యా ఫలానా రైలుబండి ఏమయిందో ఎవరికీ తెలియదు—" అని అక్షరాలా చెబుతుంటే నమ్మకుండా ఎట్లా ఉండడం—దాని దుంప తెగ, ఇది స్వతంత్ర భారతదేశమేనయ్యా, ఇది నానా రకాల వింతలకు పుట్టినిల్లయ్యా— అయినా అలనాడు జార్జి స్టీవెన్‌సన్ కని పెట్టినప్పటినుండి నేటిదాక రైలుబండి అన్నది ఆ పట్టాలమీద నడవాలిసిందే గదా—తిన్నగా నడిచి స్టేషనుకువచ్చి ఏడవాలి, లేదా పట్టాలు విడచి నేలమీద కూలాలి. కాని అట్లాంటి వార్త ఏమీ లేదుట. ఇంజను, పదిహేనో, పదహారో పెట్టెలు, ఓ వెయ్యిమందిదాక జనం, వారి చరాస్తులూ—ఇత్యాదులు గల ఒక రైలు బండి హఠాత్తుగా కనబడకపోవడం ఏమిటి? దాని నెవరూ ఎత్తుకుపోరు కద! ఏమో, మాయదార్ని కాలం! ఏమి జరిగినా విడ్డూరం కాదు.

అయినా వెధవ రైలుబండి ఏమయితే ఎవరికేమి? సాయంకాలానికి మైనాదేవి రాకపోయినా, అవమానం అట్లా వుంచి, ఆ ప్రేక్షకుల చేతిలో పడి బ్రతకడం కష్టం—కళాసేవతోబాటు కడుపుసేవకూడా చేసుకుంటూ బ్రతుకుతున్నవారి పొట్ట నిలా కొట్టడం ఆ 19 డవున్‌కు తగునా —అంటూ జుత్తు పీక్కోసాగాడ ఒత్తైన జుత్తుగల మురళీధర్.

* *

పీక్కుందామన్నా ఒక్కగా నొక్క కేశరాజంబు కూడా లేని డాక్టర్ ద్విగుణ కపూర్—కుతకుత ఉడికిపోతున్నారు.

పదకొండయింది, పదుకొండున్నర అయింది.

హాల్లో పన్నెండువందలమంది విద్యా ర్థులు కూర్చునివున్నారు పరీక్షలకు సిద్ధంగా. కాని ప్రశ్నపత్రాలు వస్తేనా?

ప్రిన్సిపాల్ కపూర్‌గారు ప్రళయకాల రుద్రుడయిపోతున్నాడు.

ఎన్ని ఎక్స్‌ప్రెస్ ఉత్తరాలు, ఎన్ని తంతులు, ఎన్ని ట్రంకుకాల్స్ వృథా చేశాడు తాను! అయినా ఆ యూనివర్సిటీ లోని కుంతలకు బుద్ధివుంటేనా—తీరా చివరిదాకా పంపించకుండా ఆలస్యంచేసి ఈవేళ బండిలో పంపామని, తీసుకోమని టెలిగ్రాము కొట్టారు. ఆ వెధవబండి పది గంటలకు వచ్చి ఏడుస్తే పరీక్షలు సక్ర మంగా ఆరంభమై వుండును. కాని అసలు బండే రాలేదుట కొంపతీసి ఈ విద

స్తారి ఆ ప్రశ్నపత్రాలు వస్తున్నాయని తెలుసుకుని ఆ బండి కెక్కడో డైనమైటు పెట్టలేదు కద——కాని ప్రమాదం ఏదీ జరగలేదని చెబుతున్నారుగా....అనుకుం టున్న కపూర్‌గారికి బ్రహ్మాండం బ్రద్ద లయినంత చప్పుడు వినిపించింది.

ఇహ నేముంది?

——విద్యార్థులందరూ ఏకమై, ప్రచండ మైన కోపావేశాలతో కుర్చీలను తన్నుతూ, మేజాలను బ్రద్దలుగొడుతూ, నినాదాలు చేస్తూ, హాలువిడిచి బయలుదేరారు

"విద్యార్థులకీ అవమానం సహించ గానిది."

"ప్రశ్నపత్రాలకోసం పరీక్షల నాప గాదు."

"పాసవడానికి పరీక్ష లెందుకు?

అన్న అద్భుతమైన నినాదాలతో ఆకాశ గొంతరాళం దద్దరిల్లేటట్లు అరుస్తూ వీధి లోకి పడ్డారు. కపూర్‌గారు వాళ్ళ ఎదుట నిలవడానికికూడా వెనుకాడారు. సాక్షాత్తు పరమేశ్వరుడే వచ్చినా వాళ్ళ నాప శక్యం కాదు.

దుకాణాలవాళ్లు గబగబ తలుపులు మూసుకుంటున్నారు. శత్రుదేశంవారి విమానాలు బాంబులు కురిపించడానికి వస్తున్నట్లుగా జనం పరుగెత్తి తలలు దాచుకుంటున్నారు.

——అసలే ఆ ఊళ్ళోని ఎం.ఎల్.ఏ. కు కాపలా ఏర్పాటు చేయడంతో సత మతమవుతున్న పోలీసు ఇన్‌స్పెక్టర్ జవ హర్ సత్తింటికి విద్యార్థుల యీ నవ విప్లవ క్రాంతి శోకోద్వేదనగా పరిణమించింది.

* *

"ఏదీ మన వెంకయ్య?"

"ఇంకా రాదేమీ మన దేవుడు?"

"పన్నెండింటికి వుంది అవిశ్వాస తీర్మానం——ఈలోగా రాడూ"


"అయినా విమానంలో రాకూడ దుటండీ——"

"అయ్యో! పోనీ. రైలే ఎక్కాడను కుందాము ...దారిలో రైలుకి ఏదఖునా అయితే అక్కడినుండి కారులో రారాదూ? అతడు వేళకు రాలేకపోతే మనందరి కొంపలు మునిగిపోతాయి అని తెలుసు కదా——"

"అయినా నీ పిచ్చిగాని రైలుకేదయినా అయితే వెంకయ్యకూ——"

"ఛీ ఛీ! అమంగళపు మాటలు అన కండి. మన ప్రగతి పార్టీ కిది పరీక్షా కాలం. మొన్నటి ఎన్నికలనుండి క్షణం క్షణం ఒక యుగంగా ప్రభుత్వాన్ని నడి పిస్తున్నాము కనుక అశుభం పల క్కండి——" అని వారించారు పార్టీ నాయకుడూ, ముఖ్యమంత్రీ అయిన నారాయణ ప్రభు.

అసలు కథేమిటంటే ఆ రాష్ట్రంలో ప్రగతిపార్టీవారు (గబ్బిలం వారి ఎన్నికల గుర్తు) రాజ్యం ఏలుతున్నారు. అసెం బ్లీలో వున్న మొత్తం అరవైమూడు స్థానాలలో ప్రగతిపార్టీ ఎన్నికలలో




ముప్పైయైదు స్థానాలు గెలిచి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. ఆరు నెలలయినా అయిందో లేదో అవతలి పురోగమనం పార్టీవాళ్లున్నారే ('గాలికోడికే మీ ఓటు') దొంగముండా కొడుకులు—ఎంతసేపూ తా మొకళ్ళే దోచుకు తినాలని. వారి స్వార్థం. తమలాగే మరి నాలుగు పార్టీ లున్నాయి కదా, అవికూడా ఇంత తిని బతకాలి కదా అన్న ధర్మచింతనే లేని అయోగ్యులు. వాళ్ళు కాస్తా నెరపి మూడు లక్షలకు బేరమాడి అయిదుగురిని తన్నుకు పోయారు. అప్పుడిహ ప్రగతిపార్టీలో ముప్పైమంది మాత్రమే సభ్యులు మిగి లారు. నారాయణప్రభు ఏమి తక్కువ తిన్నవారా. తమ మంత్రివర్గాన్ని పన్నెండు నుండి పదహారుకు పెంచారు. పదహారవ, పదహారవ స్థానాల నిమిత్తం పురోగమనం

గాళ్ళు ఇద్దరు ఇటు వచ్చిపడ్డారు. దాంతి ప్రభుత్వపక్షం మళ్లీ ముప్పైరెండు పెరిగింది. అయినా ఒకే ఒక ఓటు మెజా రిటీ వుండడం ఎప్పటికయినా ప్రమ దమే. దానికితోడు పురోగమనంగా మళ్లీ బేరం పెడుతున్నారని తెలిసిం వాళ్లకేమి అయిదేళ్లు అధికారంలో వుం బాగా గడించారు. కనుక హో మొత్తంగా టోకువ్యాపారం చేయగ స్తోమత వుంది, తాము గద్దెనెక్కి నాలు నెలలయినా నిండలేదు. అంచేత ఎం సేపటికి బస్సు రూట్లు, చక్కెరకోట మంత్రిపదవి—లాటరీ తప్ప పట్టువ ఓ లక్ష పలుకుదామంటే తమ పా స్తోమతే లేదాయె.

సరిగ్గా ఈ అదను చూసుకుని అవత వాళ్ళు అవిశ్వాస తీర్మానం ఒకటి

నారు. అసెంబ్లీలో మధ్యాహ్నం పన్నెం
డింటికి మొదలవుతుంది రభస. ఇవాళ
సోమవారం ఈ తద్దినం వుంది అనగా
నారాయణప్రభుగారు తమ తాలూకు శల
గాయలను ముప్పై ఒక్కటింటినీ శుక్ర
వారంనాడే 'ప్రజాస్వామ్య భవన్' లో
ద్రపరిచి—వారందరికీ ఆ భవనంలోనే
ద్రా, భోజన, శయ్యాది వసతుల నేర్ప
చి, ఒక వైద్యుడినీ నియమించి, సదరు
వనానికి తలుపులు మూయించి, పన్నెండు
వర్ల తాళంకప్పలు నాలుగు వేయించి,
ని చుట్టూరా యూనిఫారంలోను,
ఫ్టీలోనువున్న రక్షకదళంచేత పహారా
యిస్తున్నారు. ఏమో ఎవ రెరుగుదురు.
పురోగమనం పార్టీనాయకు డున్నాడే
డికి విమానమూ ఆపీకూడా వున్నాయి.
న దద్దమ్మలు, అలా చుట్టతాగుతూ
బాపీద నిల్చునుండగా ఏ హెలికాప్టర్
దనో వచ్చి అటునించి ఆటే ఓ ఇద్దరిని
త్తుకుపోయినా పోవచ్చును. అందుకని
బామీద విహారం సుతరామూ నిషిద్ధం
ని 'విప్' జారీ చేయించారు నారాయణ
భు, ఇంత శ్రమ, ఇంత వ్యయం,
ంత ప్రయాస, ఇంత ఖర్చు—అంతా
ఒక్క వెంకయ్యవల్ల బూడిదలో
పిన పన్నీరవుతూంది కదా....ఎన్నడో
ండితో కలిసి జైల్లో ఉన్నాడట—
రిబాగుల వెంకయ్య—ఇంకా ఈ
71 లో న్యాయమూ నిజాయితీ అని
చ్చిపిచ్చిగా వాగుతుంటాడు. వద్దు
మొర్రో అంటుంటే వినిపించుకోకుండా
తన నియోజకవర్గంలో ఏవో వరదలు
వచ్చాయిట, జనాన్ని పరామర్శించి వస్తా
నని బుధవారంనాడు బయలుదేరి వెళ్లాడు.
ఇక్కడ ఈ దౌర్భాగ్య దామోదరులు
సరిగ్గా శుక్రవారంనాడు పీకలమీదికి తెచ్చా
రీ తీర్మానాన్ని. సోమవారంనాడు 'అమి'
యా 'తుమి' యా తేల్చాలని పట్టు
బట్టారు.

ఆ వెంకయ్య మహానుభావుడికోసం తంతులు పంపారు. టెలిఫోను చేశారు. సోమవారం పొద్దుటికి వస్తున్నానని చెప్పాడు వెంకయ్య కాని ఈలోగా ఈ రైలుప్రళయం వచ్చిపడింది.

అయినా, ఆ పురోగమనంగాళ్ళు ఈ వెంకయ్య వస్తున్నాడని తెలిసి ఏకంగా రైలు రైలునే ఎత్తుకుపోలేదు కద.

ఆ ఆలోచన వచ్చేసరికి నారాయణ ప్రభు నిలువెల్లా దహించుకుపో నారంభించింది.

ఈలోపుగా ఐ. జి. పి. నల్లతంబినుండి ఫోను వచ్చింది. 'విద్యార్థులు సమ్మె చేస్తున్నారు క్రొత్తబజారుదగ్గర కాల్పులు జరిగాయి'.... అంటూ వివరాలు చెప్ప సాగాడు.

* *

అసలింతకూ అయిందేమిటంటే—

—ఆదివారం ముగిసి సోమవారం పుట్టిన నాలుగ్గంటలకు అనగా, సోమవారం తెల్లవారుజామున 19 డౌన్ ఎక్స్‌ప్రెస్

పదినిముషాలు ఆలస్యంగా మోగ్రా జంక్షన్ చేరింది. అక్కడ పదినిముషాలు ఆగాలి. ఇక మోగ్రా వదిలితే ఎక్కడా ఆగకుండా ఆరుగంటలు ప్రయాణంచేసి పెద్ద పట్నానికి చేరుకోవాలి.

ఆ బండిలో — ఒకానొక పెట్టెలో ప్రయాణం చేస్తున్న ఎమ్మెల్యే వెంకయ్యగారే కాకుండా, అంతకన్న ఘనాతిఘనమైన వి. ఐ. పి. ఒకాయన పయనం చేస్తున్నారు. ఆయనే ఢిల్లీ మంత్రిగారయిన ఆర్. దురంధర్‌గారు. శ్రీ దురంధర్‌జీ ఒక ప్రత్యేకపు 'సెలన్' లో ప్రయాణం చేస్తున్నారు. అసలు సిసలు గాంధీవాది అయిన ఆయన హృదయం ఈ భారతదేశపు జనసామాన్యపు కష్టాలను చూస్తే కరిగి నీటులుగా గడ్డకట్టి నోట్లోకి వస్తుంది. అంచేతే అంతటి సున్నితహృదయం కలిగిన ఆయన— మూడవతరగతి ప్రయాణీకుల బాధలను చూడలేనివారయి కిటికీలకు వెల్వెటు తెర లున్నదీ, క్రింద తివాసీలు పరచినదీ, వంటగదితోసహా అన్నిసౌకర్యాలు కలవీ అయిన ప్రత్యేకపు రైలు పెట్టెలో ప్రయాణం చేస్తున్నారు.

"అయ్యా! ఇదేమిటి ఈ ఘోరం— మీరు ఆ పీడితప్రజల ప్రతినిధులు కదా—" అని అడిగితే ఆ యోగిపుంగవు డనును గదా—"మీ రుత్త వెర్రివారండీ ...ఈ పెట్టి ఈ పరుపులు, ఈ తెరలు ఇవన్నీ నా కోసం అనుకున్నారా—ఎంత అపచారం! గాంధీవాదిని నా కెందుకండీ ఇవన్నీ? ఇవి మనదేశపు గౌరవాన్ని కాపాడడానికి ఉన్నాయి. ఇవి మన ప్రభుత్వ ప్రతిష్ఠను నిలబెట్టడానికి వున్నాయి. అంతే....ఏ విదేశపు నాయకుడో, రాజో వచ్చి చూస్తాడనుకోండి. అతగాడి కంటికి కాస్తా సదరుగా కనిపించాలి. లేకపోతే మనదేశం ఎంత టపఖ్యాతి పాలవుతుందో చూడండి...."

ఆ తర్వాత శ్రీవారిని—"అయ్యా ఆ చూచే విదేశీయుడు కేవలం ఈ ఒక్క మొదటితరగతి పెట్టెనే చూడదు కదా— ఈ పెట్టెతోబాటు ఇటూ అటూ ఫర్లాంగ పొడవున వున్న మిగతా పెట్టెలన చూస్తాడు కదా—" అని అడగ బుద్ధి వేయదు మరి.

సదరు దురంధర్‌జీ ఆ ఎక్స్‌ప్రెస్ బండి మోగ్రా జంక్షన్‌లో నిలిచివుండగ యథాలాపంగా రైల్వే టైమ్‌టేబిల్‌న చూడసాగారు. హఠాత్తుగా ఆయనకంట పీసాపురం అన్న పేరు పడింది!

పీసాపురం!! తన మధుర మధుర బాల్య జీవితంలో కొన్ని ఏళ్ళు గడిచి పీసాపురం....కల్యాణిని కలిసిన పీసాపురం .... తాను చూచి ఇరవైయేళ్ళు దాటిన పీసాపురం....

ఆహా! ఈ మోగ్రాకు ఇరవైనాలుగు మైళ్ళల్లో వుంది! కాని ఆ పీసాపురంలో 19 డవున్ వీసమయినా ఆగదంటున్న ఆ టైమ్‌టేబిలే. వెంటనే గార్డుకి పి

పించి దురంధర్‌జీ చెప్పారు—బండిని పీసాపురంలో ఆపమని.


క్షణంలో సగంసేపు పీక్లు నమిలాడు గార్డు.

బండిని పీసాపురంలో ఆపితే, పెద్ద పట్నం వెళ్ళాక ఉద్యోగం పోవచ్చు. ఆపకపోతే ఇక్కడి కిక్కడే పోవచ్చు మంత్రిగారిని కాదని ఈ రాజ్యంలో ప్రాణవాయువుని పీల్చుకున్న మార్కం దేయు డెవడున్నాడు గనుక....ఇక్కడ, పెద్దపట్నంలో తనశాఖలో పెద్దవారు ఎంత పెద్దవారయినా వారిని, దురంధర్‌జీ తలచుకుంటే వారిని చాల చిన్నవారిగా చేసేయగలరు. కనుక తన పాదికను ఇటే వేయడం మంచిది. అని అర క్షణంలో బేరీజు వేసుకున్న గార్డుసాబు తక్షణం 'ఇట్లు మీ విధేయుడు' వలె తల ఆడించాడు. ఇంజన్ చోదకుడికి ఆదేశం జారీచేశాడు. ఇంజన్ చోదకుడు లెస్లీ జాన్సన్ తన ఆశ్చర్యానికి సూచకంగా కనుబొమలు ఎగురవేశాడంతే .... అత డెందరో మంత్రి మహాశయులను చూచిన వాడు గనుక, వారితో నిర్ణీతకాలము, ఆ కాలమునకు రైలుచేరుట, ప్రయాణీకుల సౌకర్యములు—వంటి పిల్లీ విషయాలు మాట్లాడేటువంటి అజ్ఞానంనుండి బయట పడినవాడు గనుక — కిమ్మనకుండా మోగ్రాసు వదలిన అరఘంటలో బండిని పీసాపురం చేర్చివేశాడు. అయితే అంతకు ముందురోజే ఆ పాతికమైళ్ళ మేర టెలి ఫోను, టెలిగ్రాపు రాగితీగలను, ఎప్పుడూ ఆ పనిని చేసే నిపుణులు ఆ కాస్త పనిని చేసిపెట్టారు.

అందుచేత ముందుగానే ఇంటిమేషన్ లేకపోయింది. లేకపోతే స్టేషన్ మాస్టర్ సౌందరరాజన్—స్వయంగా దురంధర్‌జీ అంతటివారు వస్తుంటే ఆ సందర్భాన్ని వినియోగించుకుని, నాలుగు పూలమాలలు— చిన్న సన్మానసభ — ఒక పంచరత్న 'పాడల్‌గల్'—ఇవన్నీ ఏర్పాటు చేసే వాడే—కాని ఇన్ని లోపాలన్నీ కప్పి పుచ్చడానికి సరిపడినంతగా దురంధర్‌జీకి సాష్టాంగపడి, పాదధూళి నెత్తి మీద ధరించినంత పని చేశాడు.

—తా మొకసారి వూళ్ళోకి వెళ్ళి, తాము తిరిగిన వీధులను, చదివిన బడిని, మునిగిన చెరువును, ఎక్కిన చెట్లను చూచివస్తామని, అందాక రైలుబండిని అవతలపక్క లైన్ మీద ఆపివుంచ మన్నారు. గార్డుసాబూ, లెస్లీ జాన్సనూ జీ హుజూరన్నారు.

మంత్రిగారి తనివి తీరేసరికి తొమ్మిది దాటింది. అమాత్రం వ్యవధి దొరుకు తుంది అనుకోని సౌందరరాజన్ అది దొరికిందని తెలియగానే స్టేషన్ను బుకింగ్ క్లర్క్‌కు అప్పగించి, హడా విడిగా తిరిగి, స్టేషన్ ఆవరణలోనే సకల లాంచనాలతో చిన్నసభ ఏర్పాటుచేయించి, మంత్రిగారిని నాలుగుమాటలు చెప్పి తమ గ్రామాన్ని తరింపచేయవలసినదిగా



కోరారు.

అప్పటికే తమకాలం మించిపోయినా, అవతల తమకెన్నో అర్జంటు పనులున్నా, ప్రజలంటే తమకున్న అశేష ఆదరాభిమానాలవలన కాదనలేక ఆ సందర్భాన్ని తీసుకుని ఓ "అయిదు నిముషాలు" ప్రసంగించారు. ఆయన కాలమానంలో అయిదు నిముషాలు అంటే మామూలు కాలమానంలో అయిదు ఇంటూ పది నిముషాలు అన్నమాట—

వెరసి, మొత్తంమీద, ఎట్టకేలకు, చిట్టచివరకు కూతవేసి 19 డవున్ రైలుబండి, పీసాపురంనుండి బయలుదేరక నుద్యమించేసరికి పదకొండయింది.

సమాచార సౌకర్యాలు పడిపోయివున్నాయి గనుక — అటునుండి ఇటునుండికూడా 19 డవున్ స్థితిగతులను ఖుద్దున తెలుసుకుందామని బయలుదేరిన అన్వేషణ బృందాలు ఇంచుమించు పీసాపురానికి చేరుకున్నాయి. ఆ బృందాల నాయకులు దురంధర్‌గారికి వందనములాచరించి క్షమాపణలు చెప్పుకుని — అబ్బే ఏమీ లేదండీ—హిహిహి.— ఈ ఎక్స్‌ప్రెస్ బండి కనబడకుండా పోయింది

అని ఎవరో కిట్టనివాళ్లు పుకారు లేవదీస్తే వాళ్ళని శాంతింప చేయడానికని ఇటు వచ్చాము సుమండీ. అంతేగాని తమరు ఈ బండిలో వస్తున్నారని, తమ చిన్న నాటి వూరిని చూడడానికి ఈ 19 డవున్ అవకాశం ఇచ్చిందని తెలిసీ మాకు అమిత సంతోషం కలిగింది. నిజంగా తమలాంటి వారికిమాత్రం సాయం చేయగల్గడం భారత రైల్వేల భాగ్యం సుమండీ.... భవిష్యత్తులో తమకు ఇతోధికంగా సేవ చేసే అదృష్టం కలుగజేయవలసిందిగా ఆ పరాత్పరుడిని వేడుకుంటున్నాము"— అంటూ యుగళగీతం పాడారా బృందాల వాళ్ళకు లిద్దరూ.

ఎవ్వరూ చూడకుండా జాన్సనును చూ[illegible]న్నగీటాడు గార్డ్ సాబు.

మ[illegible]రి ప్రక్కన నిలబడి ఫోటో [illegible]యించేసుకున్నాడుకదా అని గోదావరిలా ఉబ్బొంగిపోయాడు సౌందరరాజన్.

మొదట ఎందుకీ ఎక్స్‌ప్రెస్‌బండి ఈ నట్టడివిలో చిన్న స్టేషను దగ్గర ఆగిందో తెలియక, తెలిసిన తర్వాత ఏమీ చేయ లేక, ఆకలి దప్పులతో పిల్లాజెల్లాతో యాతనపడ్డారు. వారిలో ఒకడుగా ఎక్కడో ఒక మూడవ తరగతి రైలు పెట్టెలో, దేశమూ, విలువలూ అంటూ చచ్చుకబుర్లు చెబుతూ కూర్చున్నాడు వెంకయ్య.

రైలు కదిలింది.

సాయంకాలం అరింటికి—

మూర్ఛనుండి కోలుకున్న సుందర రావుకు సీరదను చూచి మళ్ళీ మూర్ఛ వచ్చినంత పనయింది.

గుర్నామ్‌సింగూ, వ్యాసమూర్తీ మళ్ళీ అశాంతియుత సహజీవనం గడపడానికి అంగీకరించారు.

మైనాదేవి నాట్యం కొత్త ఆలస్యంగా మొదలయినందుకు క్షమాపణ చెబుతూ వేదికమీద నిల్చున్న మురళీధర్ బటతల నియాన్ దీపాల నీలంపు వెలుగులో తళ తళమంది.

చావగా, దెబ్బలు తినగా మిగిలిన విద్యార్థులు కొంపచేరుతూండగా డాక్టర్ ద్విగుణకపూర్ ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి రమణాశ్రమము జేరడానికి సన్నద్ధు లవసాగాడు.

నగరంలోని అసాధారణ పరిస్థితుల మూలంగా ఆనాటికి అసెంబ్లీలో అవిశ్వాస తీర్మాన చర్చను వాయిదా వేయించిన నారాయణప్రభు, వెంకయ్యను "ప్రజా స్వామ్య భవన్"కు చేరవేయించి, ఆరాత్రే "ప్రజాస్వామ్యం గెలిచి తీరుతుంది" అంటూ సుదీర్ఘమైన అభిభాషణ చేశారు.

అన్ని విధాలా వెనకబడి వున్న సీసా పురంయొక్క ప్రగతి నిమిత్తం నాల్గవ ప్రణాళికలో కేటాయించవలసిన నిధుల గురించి ప్లానింగ్ కమిషన్ వారికి ఒక నోట్ తయారు చేయించసాగారు ధుకం

— ‡